కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
శనివారం 9 డిసెంబర్ 2023 8 పేజీలు

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న రాజేశం గౌడ్



8 లో..

# సిఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి శుభాకాంక్షలు

**పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన జీవన్‌రెడ్డి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేవంత్‌రెడ్డిని శుక్రవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి పలు విషయాలుపై చర్చించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వెంట తాటిపర్తి బాలకృష్ణరెడ్డి ఉన్నారు.



2 లో..

- లక్షల రూపాయల విలువైన విడిభాగాలు అక్రమ రవాణా
- ఓపెన్ కాస్ట్ గనులే కేంద్రంగా జరుగుతున్న వైనం
- నిద్రపోతున్న నిఘా విభాగం
- ప్రేక్షక పాత్ర వహిస్తున్న అధికారులు

## సింగరేణిలో స్పేర్ పార్ట్స్

# దందాలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ సంస్థలో విడిభాగాలు (స్పేర్ పార్ట్స్) అక్రమ రవాణా దర్జాగా జరుగుతుందన్న ఆరోపణలు ఉన్నాయి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొనసాగుతున్న భారీ వాహనాల రిపేర్ (మరమ్మత్తుల) పేరుతో ఓపెన్ కాస్ట్ గనులలో ఈ అక్రమాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. చాలా కాలంగా కొనసాగుతున్న ఈ అక్రమ దందాలు రాచబాటలోనే కొనసాగుతున్నట్లు పలువురు మెకానికల్ సిబ్బంది బహిరంగంగా చెప్పుకుంటున్నారు. సింగరేణి సంస్థలోని ఓపెన్ కాస్ట్ గనులలో భారీ వాహనాలు సంవత్సరాల గ్యారెంటీ ఒప్పందంతోకోట్లాది రూపాయలు వెచ్చించి యాజమాన్యం కొనుగోలు చేస్తుంది. సదరు వాహనాలు కంపెనీ ఇంజనీరింగ్ అధికారుల ఆధ్వర్యంలో ఈ వాహనాల మరమ్మత్తులు జరుగుతాయి.

## మహిళల కల సహకారం..

# నేటి నుండి ఉచిత బస్సు ప్రయాణం



4 లో..

**మాట నిలుపుకున్న కొత్త ప్రభుత్వం.. సర్వత్ర నారిలోకం హర్షం**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** సమాజంలో అన్ని రంగాలలో మహిళ సాధికారత బలోపేతం కావాలని, మహిళలకు సముచిత స్థానం కల్పించాలని పాలక ప్రభుత్వాలు నాటి నుండి, నేటి వరకు సభలు, సమావేశాలు, చట్టసభలలో సగభాగం ఏర్పాటు చేయాలని కొనియాడుతూ ఉంటారు. కానీ, ఎక్కడో.. ఒక కాడ, మహిళలపై చిన్న చూపు ఉన్నదన్న వాస్తవం సమాజంలో అక్కడక్కడ ఛాయలు కనిపిస్తూనే ఉంటాయి.

## రూ.52 కోట్ల నిధులకు

# మోక్షమెప్పుడో..!



8లో...

# సింగరేణిలో స్పేర్ పార్ట్స్ దందాలు





**మొదటి పేజి తురువాయి..**

అయితే ఈ వాహనాల రిపేర్ పనులకు తప్పకుండా కొన్ని విడిభాగాలు అవసరం ఉంటుంది. ఈ విడిభాగాలు మార్చే సమయంలో అత్యంత విలువైన ఆయా వాహనాల నుంచి ఒరిజినల్ విడిభాగాలను మార్పులు చేసి ఆ స్థానంలో చవకగా అతి తక్కువ ధరకు ఢిల్లీ లాంటి ప్రాంతాల నుంచి తెప్పించి ఒరిజినల్ విడిభాగాలను మార్చి ఆ వాహనాలకు తక్కువ సామర్థ్యం కలిగిన విడిభాగాలను తీసుకొని బయటకు పంపిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ అక్రమ దందాలలో కంపెనీ అధికారులను మచ్చి చేసుకొని అక్రమ వ్యాపారులు భారీగా కోట్లాది రూపాయలు కంపెనీ ఆదాయానికి గండికొడుతున్నట్లు ఇక్కడి కార్మికులు చెప్పుకుంటున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే సింగరేణి సంస్థ నుంచి లక్షల రూపాయల విలువైన విడి భాగాలను మార్చి వాటి స్థానంలో అతి తక్కువ ధరలకు లభించే నాసిరకం విడిభాగాలను అక్కడ ఏర్పాటు చేస్తారు. ఈ రెండవ రకమైన విడిభాగాలు కూడా ఒరిజినల్ విడిభాగాలను పోలి ఉండటం గమనార్హం. అయితే ఈ అక్రమ దందాలు నడుస్తున్న విషయం ఆయా గని ఉన్నత స్థాయి అధికారులకు తెలిసి జరుగుతున్నాయని ఇక్కడి కార్మికుల అభిప్రాయం. అధికారులకు కూడా పెద్ద ఎత్తున ముడుపుల చెల్లింపులతో ఈ అక్రమ రవాణా కొనసగుతున్నదని ఆరోపణలు బలంగా వస్తున్నాయి. రామగుండం ప్రాంతంలో సింగరేణి సంస్థకు ప్రస్తుత మూడు ఓపెన్‌కాస్ట్ గనులు కొనసాగుతున్నాయి. ఈ గనులకు విడిభాగాలను ఎన్టీపీసీ ఏరియాకు చెందిన ఒక పెద్ద వ్యాపారి చాలా కాలం నుంచి కొనసాగుతున్నట్లు వధంతులు ఉన్నాయి. సదరు వ్యాపారి ప్రస్తుతం అతి పెద్ద సేటుగా వర్ధిల్లుతున్నట్లు తెలుస్తుంది. ఆ తెలివైన వ్యాపారి గతంలో ఉన్న వ్యాపారాలు కూడా అనేక రంగాలకు విస్తరించినట్లు కనిపిస్తుంది. పెద్ద పెద్ద లాడ్జ్‌లు నిర్మాణం చేయడంతోపాటు తాజాగా రియల్ ఎస్టేట్ వ్యాపారంలో రంగ ప్రవేశం చేసినట్లు తెలుస్తోంది. మరి కొంత మంది వ్యాపారులతో ఇతర వ్యాపారాలు కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. ఈ బడా వ్యాపారికి కొంత మంది ప్రముఖ రాజకీయ పార్టీల నాయకులతో సత్సంబంధాలు ఉన్నట్లు సమాచారం. అంతటితో ఆగకుండా ఇతర రాజకీయ పార్టీలనాయకులతో సంబంధాలు ఏర్పాటు చేసుకునే పనిలో ఉన్నారని, అతనికి అలాంటి జంప్ జిలానీలతో కూడా సత్సంబంధాలు కలిగి ఉన్నట్లు తెలుస్తుంది. నూతన రాజకీయాలలో ఏరకంగా ప్రవేశిస్తాడని పలువురు అత్యంత ఆసక్తిగా పరిశీలిస్తున్నారు.



## విశ్వహిందూ పరిషత్ నగరశాఖ ఆధ్వర్యంలో

# ఘనంగా లక్ష దీపోత్సవ వేడుకలు






**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** విహెచ్‌పి పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్తీకమాస ప్రత్యేక పూజలను పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలోని గీతా విద్యాలయం గ్రౌండ్‌లో నిర్వహించిన లక్ష దీపోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉత్తర కాశీ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వామి స్థిత ప్రజ్ఞానంద స్వామి హాజరై అయోధ్య రామమందిరం యొక్క దీపాలతో నామునని ప్రారంభించారు. కార్తీకమాస ప్రత్యేక పూజలకు ఉత్తర కాశీ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వామి స్థిత ప్రజ్ఞానంద స్వామి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం భక్తులకు ఆశీర్వచనాలు అందజేసి, కార్తీకమాస విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ముదిగంటి రవీంధర్‌రెడ్డి, ఉమ దంపతులు, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి, బిజెపి సీనియర్ నాయకులు ఎసిఎస్ రాజు, విఎచ్‌పి పట్టణ అధ్యక్షుడు జిట్టవేణి అరుణ్‌కుమార్, జిల్లా సహ కార్యదర్శి గజోజు సంతోష్, సంతోష్ అయ్యగారు, అంకర్ సుధాకర్, కిషోర్‌సింగ్, బిట్టు, లక్ష్మారెడ్డి, బడే శంకర్, జిల్లా కోశాధికారి మమీదుల రాములు, కుర్మచలం, సతీష్, మాడిషెట్టి మల్లేశం, కట్ట విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ముంజంపల్లి సర్పంచ్‌ను పరామర్శించిన జివిఆర్





**మానకొండూర్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ముంజంపల్లి గ్రామసర్పంచ్ రామంచ గోపాల్‌రెడ్డి మామ ఉమ్మెంతల నర్సింహరెడ్డి ఇటీవల మృతిచెందగా, శుక్రవారం సర్పంచ్ రామంచ గోపాల్‌రెడ్డిని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి శాతరాజు యాదగిరి, బిఆర్ఎస్ సీనియర్ నయాకుడు నెల్లి శంకర్‌ముదిరాజ్, నాయకులు పాల్గొన్నారు.

**- వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అధ్యక్షుడు జివిఆర్**

మానకొండూర్ మండల పరిధిలోని కొండపల్కల(బంజేరుపల్లి)గ్రామశాఖ ఉపాధ్యక్షుడు తోట సునీతరమేష్ కూతురు హర్షిణితిరుపతి వివాహ వేడుకలో శుక్రవారం మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు అడప శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార పత్రినిధి శాతరాజు యాదగిరి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నెల్లి శంకర్, పొనిగంటి రాము, శ్రీనివాస్, శ్రీకాంత్, సతీష్, నాయకులు ఉన్నారు.

## మంత్రులను కలిసి శుభాకాంక్షలు తెలిపిన

# టీపీసీసీ అధికార ప్రతినిధి

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం శుక్రవారం రాష్ట్ర హోంశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆర్థికశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా రామగుండం ఎమ్యెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌తో పాటు పలువురిని కలిసి పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు.





# కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో పుస్తె, మట్టెల పంపిణీ

**మానకొండూర్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో ఇరుమల అరుణశ్రీనివాస్ కూతురు వివాహానికి కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో పుస్టె, మట్టెలను గ్రామ ఎపీఐ అధ్యక్షుడు రాపాక ఎల్లవ్వరంగస్వామి, కార్యదర్శి పాదం జయంతిరాజు, సూపర్వైజర్ కుమారస్వామి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా బిసియు లక్ష్మీపూర్, సూపర్వైజర్ జక్కుల కుమారస్వామి మాట్లాడుతూ కరీంనగర్ డెయిరీ పథకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కరీంనగర్ డెయిరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వర్‌రావు ఆదేశాల మేరకు పుస్టె, మట్టెలను అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపూర్ ఇంచార్జి బాబు, పాడి రైతులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**-మరోకరి తీవ్ర గాయాలు**

కోనరావుపేట,ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన కోనరావుపేట మండలం ధర్మారంలో చోటు చేసుకుంది. స్థానికులు,పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. కోనరావుపేట గ్రామానికి చెందిన దండు సంజయ్(22)అనే యువకుడు బైక్‌తో కరెంట్ స్తంభానికి ఢీకోని అక్కడిక్కడే మృతి చెందాడు. సంజయ్ తన స్నేహితుడు గాజుల వినయ్‌తో కలిసి గురువారం మర్తన్‌పేటలో ఓ ఫంక్షన్‌కు వెళ్లి తిరిగి, తన రాయల్‌ఎన్‌ఫీల్డ్ వాహనం పై రాత్రి సయయంలో ఇంటికి వెళ్లుతున్నారు. ధర్మారం రాగానే కల్వర్టు వద్ద రోడ్డు పక్కన ఉన్న కరెంట్‌స్తంబానికి ఢీకోని సంజయ్ అక్కడిక్కడే మృతి చెందగా,వినయ్‌కు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు గమనించి, పోలీస్‌లకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకోని వారిని సిరిసిల్ల హాస్పిటల్‌కు తరలించారు.మృతుని బంధువు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. తీవ్ర గాయాలైనా వినియ్‌ను మెరుగైనా వైద్యం కోసం కరీంనగర్‌కు తరలించారు. మృతుని తండ్రి పదేళ్ల క్రితం ఉరేసుకోని మృతి చెందగా, తల్లి లత, సోదరుడు చరణ్‌లు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# పత్తి చేనులో రైతు మృతి

చందుర్తి, ప్రభాతవార్త:

పత్తి చేనులో రైతు మృతి చెందిన సంఘటన శుక్రవారం చందుర్తి మండలంలో చోటుచేసుకుంది, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మూడపల్లి గ్రామానికి చెందిన మర్రిపల్లి నర్సయ్య (55) రైతు తన వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అక్కడికి వెళ్లి చూడగా నర్సయ్య మృతి చెంది ఉన్నట్లు తెలిపారు. నర్సయ్య కుటుంబంలోని వ్యక్తులు వరుసగా గుండెపోటుతో మృతి చెందుతున్నారని, నర్సయ్య కూడా అదేవిధంగా మృతి చెంది ఉండవచ్చునని అనుమానానించారు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకై ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.

# ప్రమాదవశాత్తు గీత కార్మికుని మృతి

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉయ్యాల చందర్(39) సంవత్సరాలు అనే గీత కార్మికుడు తాటిచెట్టుపై నుండి పడి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం.... విధి నిర్వహణలో భాగంగా గ్రామ వెలుపల గల చెరువు కట్టపై గల తాటి చెట్టును కల్లు ను తీస్తున్న సమయంలో క్రింద పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె కలరు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆసిఫ్ తెలిపారు.

# ఎస్‌జిఎఫ్ జాతీయ కరాటే పోటీలకు ఎంపికైన మంథని విద్యార్థి



మంథని - ప్రభాతవార్త

స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యలో ఈనెల 5,6.7తేదీల్లో నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో మంథని పట్టణానికి చెందిన జపాన్ కరాటే అసోషియేషన్ షాటోకాన్ కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమి విద్యార్థులు బేర ఆదిత్య తేజ గోల్డు మెడల్ సాధించి ఎస్‌జిఎఫ్ జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపికైనట్లు ఇన్‌స్ట్రక్టర్ కో ం ద్ర నాగరాజు తెలిపారు. ఈనెల 14నుండి 19 తేదీల్లో నూ ్యఢిల్లీలో జరుగబోయే జాతీయస్థాయి కరాటేపోటీల్లో పాల్గొన బోతున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ పోటీల్లో అండర్ 14 విభాగంలో వడ్లకొండ శ్రీనిత, అండర్ 17 విభాగంలో దొంతుల సాయి దివ్య తేజస్విని సిల్వర్ మెడల్ సాదించారు. వీరికి జిల్లా కలెక్టర్ ఆర్‌వి కన్నన్, సౌత్‌జోన్ ఇంఛార్జీ రాపోలు సుదర్శన్, షాటోకాన్ కరాటే రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకల బానయ్య,జిల్లా ఎస్‌జిఎఫ్ సెక్రటరి కొమురోజు శ్రీనివాస్ అభినందించారు.

# రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబుకు డిసిసి అధికార ప్రతినిధి అభినందన

మంథని - ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఆర్థిక మంత్రి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును శు క్రవారం పెద్దపల్లి జిల్లా డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్ కలుసుకుని పుష్పగుచ్చం అందించి అభినందిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని నియోజక వర్గం రాబోయే ఐదు సంవత్స రాల్లో అని ్న రంగాల్లో పూర్తిస్థా యిలో అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ కూడ ఆయన అభినందించారు.

# ప్రమాదవశాత్తు బావిలో పడి యువకుడు మృతి

ఎండపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని గుల్లకోట గ్రామ రెండు పడక గదులు ఇండ్ల సమీపాన గల మామిడితోట లోని బావిలో పడి ధర్మారం మండల కేంద్రానికి చెందిన అచ్యుత్ మృతి చెందాడు.కొంతమంది స్నేహితులతో కలిసి ఆనందంగా గడిపేందుకు గాను గుల్లకోటలోని మృతుడు అచ్యుత్ పెద్దమ్మ మామిడితోటకు వెళ్లి ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందినట్లు వెల్గటూర్ పోలీసులు తెలిపారు.మృతుని తల్లి తండ్రుల పిర్యాదు అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని వెల్గటూర్ పోలీసులు తెలిపారు.కాని అచ్యుత్ మృతిపై పలు అనుమానాలకు తావు కనిపిస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.అచ్యుత్‌కు ఈత కూడా వస్తుందని ఈత వచ్చిన వ్యక్తి మరణించడం ఆసక్తికరంగా మారింది.

# మంత్రిని కలిసిన జనగామ కాంగ్రెస్‌నాయకులు

జనగామ, డిసెంబరు 8 ప్రభాతవార్త :

నూతనంగా ఏర్పా టైన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు జనగామ మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం వేమళ్ల సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన శుభసందర్భంగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని జనగామకు చెందిన నియోజకవర్గ అధికార ప్రతినిధి రంగరాజు ప్రవీణ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు మినుకూరి మహేందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ బత్తిని శ్రీశైలం తదితరులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియచేసినట్లు తెలిపారు.

# రాజన్న సిరిసిల్ల వార్త



# రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు పీఈటీ మోహియుద్దీన్ ఎంపిక

కోనరావుపేట,ప్రభాతవార్త



రాష్ట్ర స్థాయి జూనియర్ ఖోఖో పోటీలకు పీఈటీ మోహియుద్దీన్ ఎంపికైయ్యారు. కోనరావుపేట మం డలం ధర్మారం పాఠశాలకు చెందిన పీఈటీ మోహియుద్దీన్ రాష్ట్ర స్థాయి జూనియర్ ఖోఖో పోటీలకు టెక్నికల్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. నిజామా బాద్ జిల్లా నందిపేట్‌లో ఈ నెల 8 నుంచి 10 వరకు జరిగే పోటీలలో ఆఫీసర్‌గా సేవలందించనున్నారు. తన ఎంపిక పట్ల ఎంపీపీ చంద్రయ్యగౌడ్, సర్పంచ్ గున్నాల అరుణ, హెచ్‌ఎం మురళినాయక్,ఎస్‌ఎంసీ చైర్మన్ వంగ మాధవిలు హార్షం వ్యక్తం చేశారు.

# బెహరాన్‌లో బావుసాయిపేట వాసి మృతి

**-నిర్మాణం పనులు చేస్తుండగా ప్రమాదం**

**-వలస వెళ్లిన నెలకే మృత్యువాత**

**-బాధిత కుటుంబాన్ని అదుకోవాలని వేడుకోలు**

కోనరావుపేట,ప్రభాతవార్త



ఉన్న ఊళ్లో ఉపాధి దొరకపోవడంతో,కుటుంబ పోషణ కోసం గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన యువకుడు నిర్మాణం పనులు చేస్తున్న సమయంలో ప్రమాదం సంభవించి, అక్కడిక్కడే మృతి చెందిన ఘటన కోనరావుపేట మండలం బావుసాయిపేటలో చోటు చేసుకుంది. స్థానికులు,కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బొడ్డు బాబు(24)అనే యువకుడు బెహరాన్‌లో మృతి చెందాడు. బొడ్డు లచ్చవ్వ-రాజనర్సయ్యలకు చెందిన బాబు గ్రామంలో కూలీ పనులు చేస్తుండేవాడు. వచ్చిన కూలీ పైసలు కుటుంబ పోషణకు సరిపోకపోవడంతో అప్పులు చేసి,గత నెల 11న బెహరాన్ దేశం వలస వెళ్లాడు. రోజు మాదిరిగానే గురువారం కంపెనీలో పైప్‌లైన్ పని చేస్తుండగా, ప్రమాదవశాత్తు పుటింగ్ కూలి మృతి చెందినట్లు తోటి కార్మికులు కుటుంబ సభ్యులకు ఫోన్‌లో సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. బాబుకు భార్య శిరీష్,కుమారుడు నిహాన్‌లు ఉన్నారు.బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అదుకోవాలని, బాబు మృతదేహాన్ని స్వగ్రామం తీసుకవచ్చేలా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మంత్రి శ్రీధర్‌బాబులు చొరవ చూపాలని ఎంపీటీసీ యాస్మిన్ పాషా, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఫిరోజ్ పాషాలు కోరారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఎండపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి విద్యుత్ విభాగం పరిధిలోని గ్రామాలకు శనివారం నిర్వహణ పనుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ బండి సమ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు.గుల్లకోట,కొత్తపేట 33/11 విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలోని గుల్లకోట,చర్లపల్లి,కొండాపూర్,కొత్తపేట,పడ్కల్,అంబారిపేట గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ సమ్మయ్య విజ్ఞప్తి చేశారు.

# పంచాయితీ ఎన్నికలకు.. ఇక మిగిలింది 54రోజులే

### - గ్రామాలలో సందడి మొదలైంది

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33జిల్లాల పరిధిలోని అన్ని గ్రామపంచాయితీలలో పంచాయితీల కాల పరిమితి వచ్చే ఏడాది ఫిబ్రవరి 1తో ముగుస్తుంది. ఎన్నికల యంత్రాంగం ఇప్పటికి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులను సన్నద్ధం కావాలని ఆదేశాలు జారీ చేసింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 1వెయ్యి 214 గ్రామపంచాయితీలు, 11వేల 180 వార్డులకు కాలపరిమితి ముగియనుంది. దీనితో పంచాయితీలకు ఇక కేవలం 54రోజులే.. గడువు ఉండడంతో, పంచాయితీలలో ఎన్నికలు నిర్వహించడానికి రాష్ట్ర ఎన్నికల యంత్రాంగం సమాయత్తం అవుతుంది. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కట్టుదిట్టంగా నిర్వహించడానికి అధికార యంత్రాంగం సర్వసన్నద్ధం అవుతున్నది. పంచాయితీ ఎన్నికలలో పాల్గొనే పోలింగ్ సిబ్బందికి పంచాయితీ ఎన్నికల పోలింగ్ విధులలో పాల్గొనే వారికి శిక్షణ పూర్తి చేయడానికి అధికారులు సిద్ధం అవుతున్నారు. ప్రతి వార్డులో ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, రాష్ట్ర ఎన్నికల యంత్రాంగం ఆదేశాలు ఇచ్చింది. ఎన్నికల నియమావళికి కట్టుబడి, పంచాయితీరాజ్ చట్టం ప్రకారంగా గడువుకు మూడునెలల ముందే ఎన్నికల నిర్వహించవల్సి ఉంటుంది. ఈ నెల 20వ




తేది నుంచి జనవరి 5వ తేది వరకు పోలింగ్ కేం ద్రాల మార్పులు, ఓటర్ల ఫోటోల మార్పుల కోసం ఎన్నికల అధికారులకు అవకాశం కల్పించింది. జనవరి 6 తర్వాత తుది ఓటర్ జాబితాను జనవరి 8న ప్రకటించనున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. జనవరి 1, 2024 వరకు 18 ఏళ్లు నిండిన వారు ఓటర్‌గా నమోదు చేసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘం, జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. దీనితో జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయితీలలో ఎన్నికల సందడి మొదలైంది.

# మహిళల కల సహకారం.. నేటి నుండి ఉచిత బస్సు ప్రయాణం

మొదటి పేజి తరువాయి...

వాటన్నింటిని తూడిపేస్తూ, మార్పు రావాలని కోరుకున్న కొత్త ప్రభుత్వం తమ పాలనలోనే మహిళ సాధికారతకు పెద్దపీట వేసి, ఇచ్చిన మాటకు కట్టుబడి అధికార పగ్గాలు చేపట్టిన 48గంటల్లోనే తెలంగాణ రాష్ట్రాన్ని తెలంగాణ ప్రజలకు ఆనాడు కానుకగా ఇచ్చిన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా శనివారం నేటి నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆరు గ్యారెంటీలలో ఒకటైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని నేటి నుంచి తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించనుంది. మహిళ మణులకు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికైన ప్రయాణించడానికి పల్లెవెలుగు, ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సులలో ఉచితంగా ప్రయాణించడానికి ఆధార్‌కార్డు గుర్తింపుగా ప్రభుత్వం తమ నిబంధనలలో పొందుపరిచింది. ఈ బస్సు ప్రయాణాలు రాష్ట్ర వ్యాప్తంగా తిరుగుతున్న బస్సులలో యాధివిధిగా కొనసాగాలని, ప్రత్యేక రంగులతో ప్రత్యేకంగా ఒక రూట్‌లో ఒకటి, రెండు బస్సులను నడపడమే కాకుండా ఒక రూట్‌లో నడిచే అన్ని బస్సులలోను బస్సు చార్జీలు చెల్లించి, నిన్నటి వరకు ప్రయాణించినప్పుడు ఎలా ప్రయాణాలు కొనసాగావో.. అదే విధంగా యధాతథంగా నేటి నుంచి ఉచిత బస్సు ప్రయాణాలు జరగాలని మహిళలు కోరుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సులలో మహిళలకు కూర్చోడానికి సీట్లు సగభాగం రిజర్వేషన్‌తో పాటు వికలాంగులకు.. వృద్దులకు, ప్రత్యేకంగా రిజర్వేషన్లు పకడ్బందిగా కొనసాగించాలని మహిళలు కోరుకుంటున్నారు. కర్ణాటక రాష్ట్రంలో మహిళలకు ఉచితంగా కొనసాగుతున్న బస్సు ప్రయాణాలలో అక్కడ ఎలాంటి సమస్యలు ఎదురవుతున్నాయో.. వాటిని తెలంగాణ ఆర్టీసీ యజమాన్యం ఆ సమస్యలను పరిగణలోకి తీసుకుని, ఇక్కడ తెలంగాణలో అలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని మహిళలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. సర్వత్ర మహిళల



హర్షం.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు దాటిన నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదలుకుని, నేటి తెలంగాణ రాష్ట్రం వరకు మహిళ లోకానికి తొలిసారిగా పెద్దపీట వేసి, ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన అంశాన్ని అధికారం చేపట్టిన వెంటనే అమలు చేయడాన్ని కరీంనగర్ జిల్లాలో మహిళలు సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల పరిధిలో ఆర్టీసీ బస్సుల ఒకరోజు వారి ఆదాయం, 14కోట్ల రూపాయల పైచిలుకు వస్తున్నట్లు ఆర్టీసీ అధికారులు పేర్కొంటున్నారు. మహిళలు శనివారం నుండి ఉచితంగా ప్రయాణం చేయడం వల్ల ప్రయాణికుల్లో 40 శాతం మేరకు మహిళలు బస్సులలో ప్రయాణం చేస్తారని, ఈ ఉచిత పథకం వల్ల రోజుకు 4కోట్ల రూపాయలు ఆదాయం తగ్గుతుందని ఆర్టీసీ అధికారులు శుక్రవారం వెల్లడించారు. అయినప్పటికి కొత్త ప్రభుత్వం మహిళల సాధికారతకు పెద్దపీట వేసి అమలు చేయడం పట్ల సర్వత్ర హర్షధ్వనాలు వ్యక్తం అవుతున్నాయి.

## త్రీడీ ఆర్టిస్టు శివరామకృష్ణకు ఐకానిక్ త్రీడి ఆర్టిస్టు ఆఫ్ ఇయర్ అవార్డు

**మంథని - ప్రభాతవార్త:** మంథనికి చెందిన సింగారాపు శివరామకృష్ణకు ఐకానిక్ త్రీడీ ఆర్టిస్టు ఆఫ్ ది ఇయర్ నేషనల్‌అవార్డును గురువారం దేశ రాజదానిలో భారతదేశ హోం మంత్రి అమిత్‌షా, మాజీ ముఖ్యమంత్రి ఎంపీ జగదాంబిక పాల్ సమక్షంలో అవార్డును అందుకున్నారు. బారతదేశంలో శివరామకృష్ణ త్రీడీ ఆర్ట్ అభివృద్ధికి చేస్తున్న కృషితో పాటు ఈ కళను పెంపొందించాటనికి ఆయన చేస్తున్న సేవలను గుర్తించిన భారత్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ న్యూఢీల్లీ ఆధ్వర్యంలో ఆయనకు గోల్డెన్ విఐపి గౌరవం లభించింది. మహాభారతం లోని మయసభలో ఈ త్రీడీ కళ ఉందని అలాంటి త్రీడీ ఆర్టిస్టు భారత్‌లో ఉండటం ఆమెరికా లాంటి అగ్రదేశాలు ఆహ్వానించటం దేశానికి గర్వకారణమని ఎంపి జగదాంబికపాల్ అన్నారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ త్రీడీ ఆర్టుపై ఆసక్తి ఉన్నవారికి నేర్పించటానికి త్వరలో వర్క్‌షాపును ఏర్పాటు చేస్తామని దీనికోసం సింగపూర్ లాంటి దేశాల నుండి ఆహ్వానాలు వస్తున్నాయని ఆయన అన్నారు. మంథని కి చెందిన శివరామకృష్ణకు ఐకాన్ త్రీడీ ఆర్టిస్టు ఆఫ్ ది ఇయర్ అవార్డు రావటం పట్ల ఈప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ఘనంగా సన్మానం

**చందుర్తి, ప్రభాతవార్త:** వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్ విజయం సాధించడాన్ని హర్షిస్తూ చందుర్తి మండల ప్రెస్ క్లబ్ సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యేకు తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు అందచేసి శాలువతో సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, ఐజేయు జిల్లా ఉపాధ్యక్షులు ల్యాండే ప్రసాద్, సీనియర్ పాత్రికేయులు గడ్డం తిరుపతిరెడ్డి, రాచర్ల రాజు, పాత్రికేయులు పోంచేట్టి మహేష్, ఏనుగుల కృష్ణ, నక్క యాకూబ్, పత్తిపాక నాగరాజు, మ్యాకల కొమురయ్య, రాజూరి విష్ణు, మేడిశెట్టి మధు, గోలి నరేష్, గణేష్, ఉదయ్, బోట్లవారి శ్రీనివాస్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## పదేళ్ల తరువాత మంథనికి మళ్లీ మంత్రి పదవి

### - మంథని అభివృద్ధిపైన కోటి ఆశలతో ఎదురు చూపులు



**మంథని - ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రి వర్గంలో మళ్లీ పదేళ్ల తరువాత మంథని నియోజకవర్గం ఎమ్మెల్యేకు అవకాశం దక్కింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంథని నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్న దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆనాటి కాం గ్రెస్ ప్రభుత్వంలో ఉన్నత విద్యాశాఖ, సివిల్‌సప్లై శాఖ మంత్రిగా పనిచేశారు. తరువాత తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత మంథనికి పదేళ్లపాటు మంత్రి పదవి దక్కలేదు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అదికారంలో ఉన్న 2014-18 సమయంలో మంథని నుండి ఆపార్టీకి చెందిన ఎమ్మెల్యే పుట్ట మధు విజయం సాధించినను మంత్రి వర్గంలో చోటు దక్కలేదు. తరువాత 2018 - 23లో మంథని నుండి శాసనసభ్యునిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్రీధర్‌బాబు ఎన్నికకాగా రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీనిలో మంథనికి మంత్రిపదవి దక్కలేదు. ప్రస్తుతం 2023లోజరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మంథని నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీధర్‌బాబు ఎమ్మెల్యేగా ఎన్నిక కావటంతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావటంతో శ్రీధర్‌బాబు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కింది. దీనితో మంథని నియోజకవర్గానికి పదేళ్ల తరువాత మళ్లీ మంత్రిపదవి దక్కింది. ఇదిలా ఉండగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా కీలక భాద్యతలు స్వీకరించిన దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఈ 5సంవత్సరాల్లో మంథని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేవీలుంటుందని ప్రజలు భావిస్తున్నారు. శ్రీధర్‌బాబు ఎన్నికల ప్రచారంలో చెప్పిన విధంగా అన్ని అభివృద్ధి పనులు పూర్తిచేసుకునే అవకాశం ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. మంథని నియోజకవర్గం ప్రజలు కాళేశ్వరం ప్రాజెక్టుతో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేయటంతో పాటు అవసరమైన చోట్ల లిఫ్టులు ఏర్పాటు చేస్తామని శ్రీధర్‌బాబు ప్రజలకు ఇచ్చిన హామిని 5సంవత్సరాల్లో పూర్తి అవుతాయని ఈ ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి కావటంతో నియోజకవర్గంలో అభివృద్దికోసం అవసరమయ్యే నిదులను పూర్తిస్థాయిలో మంజూరు చేసుకునే అవకాశం ఉంటుందని ఈ ఐదు సంవత్సరాలు మంథని అభివృద్ధి స్వర్ణయుగంలా జరుగుతుందని నియోజకవర్గం ప్రజలు భావిస్తున్నారు.

## బతుకమ్మ చీరలు పంపిణీ చేయాలి

### - కలెక్టర్‌ను కోరిన కౌన్సిలర్ జయశ్రీ

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఎన్నికల కోడ్ మూలంగా ఆగిన బతుకమ్మ చీరల పంపిణీ చేయాలని జగిత్యాల మున్సిపల్ 35వ వార్డు కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ జిల్లా కలెక్టర్‌ను ప్రకటనలో కోరారు.ప్రభుత్వం బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ చేయాలని ఆదేశించిన వెంటనే చీరల పంపిణీ కేవలం రెండు రోజులు మాత్రమే పంపిణీ చేయగా ఎలక్షన్‌కోడ్ మూలంగా పంపిణీ చేయవద్దని కలెక్టర్‌గా మీరు ఆదేశించిన వెంటనే పంపిణీ నిలిపి వేయడం జరిగిందన్నారు.దీంతో బాగా పెద్ద మొత్తంలో మహిళలు చీరెలు,తీసుకోలేక పోయారని జయశ్రీ వాపోయారు.ఎలక్షన్స్ పూర్తయి కోడ్ తొలిగినందున వెంటనే మున్సిపల్ ఆధీనంలో ఉన్నా బతుకమ్మ చీరలను వెంటనే పంపిణీ చేయాల్సిందిగా జగిత్యాల పట్టణ మహిళల పక్షాన జయశ్రీ కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

## కంకర తేలిన రోడ్డు

### - ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

**ధర్మపురి,ప్రభాతవార్త :** ధర్మపురి నుండి నక్కపేటకు వెళ్లే దారిలో ఇందిరమ్మ కాలనీ సమీపాన ప్రధానరోడ్డు చెడిపోయి కంకర తేలడంతో రోడ్డుపై వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.ధర్మపురి నుండి నక్కలపేట్ మీదుగా బీర్‌పూర్,సారంగాపూర్,గ్రామాల మధ్య ప్రతిరోజు వందలాది మంది ప్రయాణికులు ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేస్తుంటారు.ధర్మపురి సమీపాన ఇందిరమ్మ కాలనీ వద్ద గత కొన్ని నెలల క్రితం తారు రోడ్డు చెడిపోవడంతో కంకర తేలింది.రోడ్డుపై కంకర తేలడంతో రోడ్డుపై వెళ్లే ద్విచక్ర వాహనాదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.రెండు రోజుల క్రితం ఓ ద్విచక్ర వాహనదారుడు రోడ్డుపై వెళ్తుండగా బైక్ అదుపుతప్పడంతో స్వల్ప గాయాలు అయ్యాయి.ఆర్ అండ్ బి అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి చెడిపోయిన రోడ్డును మరమ్మత్తులు చేయించాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.



# రాష్ట్ర స్థాయి ఎస్‌జిఎఫ్ బాస్కెట్ బాల్ పోటీలకు పారమిత విద్యార్థులు ఎంపిక



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్‌లో గల పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎం.శ్రీతేజ్ 9వ తరగతి, సిహెచ్.అభినవ్ 10వ తగరతి చదువుతున్న విద్యార్థులు ఇటీవల ఎస్‌జిఎఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో జగిత్యాలలో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్ 14, అండర్ 17 బాలుర విభాగంలో బాస్కెట్ బాల్ ఎంపిక పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి వివిధ జిల్లాలలో జరిగే 67వ ఎస్‌జిఎఫ్ బాస్కెట్ బాల్ చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహతా తెలిపారు. డిసెంబర్ 8 నుంచి 10 వరకు రంగారెడ్డి జిల్లాలో జరిగే అండర్ 14 67వ ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ చాంపియన్ షిప్ పోటీలలో ఎం.శ్రీతేజ్ పాల్గొంటారని, అదేవిధంగా ఈ నెల హైదరాబాద్‌లో జరిగే అండర్ 17 67వ ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్, చాంపియన్ షిప్ పోటీలకు సిహెచ్.అభినవ్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటున్న విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు, డైరెక్టర్లు అనూకర్ రావు, రశ్మిత, ప్రసూన వినోద్ రావు, వియుఎం ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రితేష్ మెహతా, ప్రోగ్రామ్ హెడ్ గోపికృష్ణ, సమన్వయకర్తలు రాము, పిఈటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలంలోని విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ శాఖ విజ్ఞప్తి చేస్తుంది. శనివారం రోజున ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు మూడు విద్యుత్ సబ్‌స్టేషన్‌లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ ప్రకాశం శుక్రవారం రోజున విలేకరులతో తెలిపారు. వీరు మాట్లాడుతూ సబ్‌స్టేషన్ మరామ్మత్తుల దృష్ట్యా విద్యుత్ ఈ అంతరాయం చిగురుమామిడి, రేకొండ, చిన్న ముల్కనూర్ గ్రామాల్లోని సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో అంతరాయం ఉండబోతుదన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు, రైతులు, వ్యాపారస్థులు సహకరించాలని ఏఈ కోరుతున్నారు.

## ఎన్‌హెచ్ఆర్సి జిల్లా అధ్యక్షుడిగా దుస లక్ష్మణ్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** నేషనల్ హ్యూమన్ రైట్స్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా దుస లక్ష్మణ్‌ను నియమిస్తూ నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పి.సంపత్ కుమార్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అయిలేని శ్రీనివాసరావులు తెలుపుతూ గుర్తింపు కార్డు జారి చేశారు. ఉపాధ్యక్షులుగా రావుల శివప్రసాద్, గోరిట్యాల రాజేష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఉప్పుల మునిష్, కార్యదర్శిగా సుద్దాల సురేష్, కన్వీనర్‌గా తాటిపెల్లి అశోక్, కో కన్వీనర్‌గా మండల రమేష్, ప్రచార కార్యదర్శిగా మేకల శివకుమార్, కార్యవర్గ సభ్యులుగా కాంతల నవీన్ రెడ్డిలను నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దుస లక్ష్మణ్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ఏర్పడిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌ను జిల్లా ప్రజలకు చేరువలో ఉంచడం కోసం కృషి చేస్తానని తెలుపుతూ ఈ నియామకాలకు కృషి చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా మహిళా సాధికారత బృందం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావోపై అవగాహన




**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** జిల్లా మహిళా సాధికారత బృందం ఆధ్వర్యంలో జగిత్యాల రూరల్ పొలాస గ్రామ మహిళలకు బేటి బచావో బేటి పడావో పథకాలు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ మాట్లాడుతూ ప్రతి బాలికను చదివించాలని విద్యతోనే మహిళ సాధికారత సాధ్యమని పేర్కొన్నారు.నేటి మహిళా అబల కాదు సబల అని నిరూపించాలని పురుషులకు దీటుగా మహిళలని రంగాల్లో రాణించాలని సూచించారు.మహిళల పట్ల జరుగుతున్న హింసలకి వాటి నిరోధానికి మహిళలు శారీరకంగా,మానసికంగా దృఢంగా తయారవ్వడానికి కృషి చేయాలన్నారు.సఖి చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 181,1098 తదితర టోల్‌ఫ్రీ నెంబర్స్ గురించి అవగాహన కల్పించారు.మహిళా శిశు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఇంట్లో తల్లిదండ్రులను బాగా చూసుకోకపోయినా 14567 నెంబర్‌కు ఫోన్‌చేయాలని, వికలాంగులకి, ఫించన్ సదరం సర్టిఫికేట్ కోసం ట్రై సైకిల్ కోసం దరఖాస్తు చేయాలన్న, టోల్‌ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. అనంతరం బేటి బచావో బేటి పడావో పథకం గురించి,సుకన్య సమృద్ధి యోజన బాల్యవివాహాల వల్లవచ్చే అనర్థాల గురించి,వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు,మమత, రాణి, మహిళా సాధికారత కేంద్రం సభ్యులు గౌతమి,జెండర్ స్పెషలిస్ట్, లావణ్య లీగల్ కౌన్సిలర్, రజిత చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్, మైనార్టీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారం పోయిందని అక్కసుతో మాట్లాడడం సరికాదు

**- జగిత్యాల ఎమ్మెల్యే చౌకబారు విమర్శలు మానుకోవాలి**

**- మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మిదేవేందర్‌రెడ్డి ధ్వజం**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అధికారం పోయిందనే అక్కసుతో బిఆర్ఎస్‌కు చెందిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ చేసిన చౌకబారు విమర్శలు మానుకోవాలని,జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేందర్‌రెడ్డి ప్రశ్నించారు.జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శుక్రవారం విజయలక్ష్మి మాట్లాడుతూ రాయికల్ ప్రెస్‌మీట్‌లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిపై,కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన విమర్శలను మహిళా కాంగ్రెస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.కాంగ్రెస్ అధికారం చేపట్టడంతో అవినీతి పాలనతో అధికారం చెలాయించిన బిఆర్ఎస్ పార్టీలో వణుకు మొదలైందని ఎమ్మెల్యే సంజయ్ మాటలు వింటే స్పష్టం అవుతోందన్నారు. కాంగ్రెస్‌పార్టీ ప్రజా ప్రభుత్వమని గుర్తుంచుకోవాలని అన్నారు. రైతు,ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్‌పార్టీ 5 ఏండ్లు పాలన సాగుతుందని గమనించాలని ఆమె హితవు పలికారు.2004 నుండి 2014 వరకు ఇచ్చిన ఇందిరమ్మ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని,గాలిలో మేడలతో ప్రజలు బిఆర్ఎస్ పాలనపై విసుగు చెందారన్నారు.2014-2023 వరకు మీ ప్రభుత్వం ఎన్ని ఇల్లు మంజూరు చేసిందో ప్రజలకు సమాధానం చెప్పాలని విజయలక్ష్మి ఎమ్మెల్యేకు సవాల్ విసిరారు.ఇప్పుడు కట్టిన 4 వేల ఇళ్ల ప్రాజెక్టు రూపకల్పన చేసింది కాంగ్రెస్‌పార్టీ,జీవన్‌రెడ్డి అని,ప్రస్తుతం కట్టిన డబుల్‌బెడ్‌రూం ఇళ్ల శంకుస్థాపన ఎమ్మెల్యేగా జీవన్‌రెడ్డి హాయంలోనే జరిగిందని గుర్తు చేశారు.ప్రభుత్వం పాలన పగ్గాలు చేపట్టి 24 గంటలు గడవక ముందే కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఎప్పుడు ఇస్తారని మాట్లాడడం,ఆరు గ్యారంటీలు అమలు ఏదని ప్రశ్నించడం ఎమ్మెల్యే రాజకీయ అపరిపక్వతకు నిదర్శనమని విజయలక్ష్మి పేర్కొన్నారు. కల్లాల్లో తుఫాన్ కారణంగా వడ్లు అమ్ముడుపోక రైతులు ఇబ్బందులు పడుతుంటే, గతంలో తరుగు పేరుతో దోపిడికి రైతాంగం గురైతే అధికారంలో ఉండి మిల్లర్ల దోపిడి అడ్డుకోలేని వ్యక్తి రైతు ప్రభుత్వం, రైతు పక్షపాతిగా ఉన్న జీవన్‌రెడ్డిని ప్రశ్నించడం విడ్డూరంగా ఉందన్నారు. తరుగు పేరుతో దోపిడి చేసిన ప్రభుత్వంకు, ప్రభుత్వంలో ప్రతినిధిగా ఉన్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు బోనస్ గురించి గాని,మద్దతు ధర గురించి గాని, కౌలు, రైతులకు ఇచ్చే పెట్టుబడి సాయం గురించి మాట్లాడే నైతిక హక్కు ఉందా అని ప్రశ్నించారు.ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా కాంగ్రెస్‌పార్టీ ముందుకు వెళ్తుందన్నారు.ప్రభుత్వంపై ఇప్పటి నుంచే విషం చిమ్మడం మానుకోవాలని,జీవన్‌రెడ్డిపై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే తీరుపై విజయలక్ష్మి మండిపడ్డారు.

## కార్పొరేటర్ కాశెట్టి శ్రీనివాస్‌ను పరామర్శించిన రామకృష్ణారావు

**కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా తీగలగుట్టపల్లిలో కార్పొరేటర్ కాశెట్టి శ్రీనివాస్ మాతృమూర్తి కాశెట్టి రంగమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి.వి.రామకృష్ణారావు పరామర్శించి, తన ప్రగాఢ సంతాప సానుభూతికి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి శేఖర్ గౌడ్, సర్పంచ్ రొడ్డ పృథ్విరాజ్, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి శాతరాజు యాదగిరి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నెల్లి శంకర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# శంకరపట్నం మండలం సర్వసభ్య సమావేశం

**- పదవి కాలం దగ్గర పడుతున్న బిల్లులు రాలేదని ఆవేదన**

**- సర్వసభ్య సమావేశంలో మహిళా సర్పంచ్ కంటతడి**

**- జనవరిలో పదవీకాలం పూర్తి.... రావాల్సిన లక్షల బిల్లులు ఎట్లా**




**శంకరపట్నం, ప్రభాత వార్త:** గ్రామ అభివృద్ధి కోసం ఒంటిమీది బంగారం అమ్మి అభివృద్ధి పనులు చేశా అని, తన పదవీకాలం ముగియడానికి వచ్చిందని కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం అర్కాండ్ల గ్రామ సర్పంచ్ చెర్ల అనిత శ్రీనివాస్ సర్వసభ్య సమావేశంలో కంటతడి పెట్టారు. శుక్రవారం శంకరపట్నం మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని మండల పరిషత్ అధ్యక్షురాలు ఉమ్మెంతల సరోజన అధ్యక్షతన ఎంపిడివో నల్ల శ్రీవాణి నిర్వహించారు. ఈ సర్వసభ్య సమావేశానికి మండల ఎంపిటిసిలు సమయానికి హాజరు కాకపోవడంతో అధికారులు, మండల పరిధిలోని సర్పంచులు గంటల తరబడి వేచి చూశారు. 12 గంటలు దాటిన తర్వాత ఎంపిటిసిలు కేవలం ఆరుగురు మాత్రమే హాజరయ్యారు. అధికారులు తూతూ మంత్రంగా మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సర్వసభ్య సమావేశానికి హాజరైనా అర్కాండ్ల గ్రామ సర్పంచ్ చెర్ల అనిత శ్రీనివాస్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ.... గ్రామ అభివృద్ధి కోసం ఒంటిమీది బంగారాన్ని అమ్మి గ్రామ అభివృద్ధి పనులు చేస్తే సర్పంచ్ పదవీకాలం ముగియడానికి వస్తున్న సుమారు పది లక్షల రూపాయలకు రావాల్సిన బిల్లులు ఎట్లా అని కంటతడి పెట్టడంతో కాచాపూర్ సర్పంచ్ కొండ్ర రాజయ్య, గద్దపాక సర్పంచ్ గోపు విజయ్ కుమార్ రెడ్డి అనితకు అండగా నిలిచి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచులను అప్పులపాలు చేసిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో తాము అప్పులు చేసి అభివృద్ధి పనులు చేస్తే నేటికి బిల్లులు చెల్లించకపోవడం చాలా బాధాకరమని, సర్వసభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులు హాజరు కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా తమకు రావాల్సిన బిల్లులు చెల్లించాలని, మండల స్థాయి అధికారుల తీరుపై ఉన్నత అధికారులు స్పందించి సమగ్ర విచారణ చేసి శాఖపరంగా చర్యలు తీసుకోవాలని సర్పంచులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపిపి పులికోట రమేష్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు పెద్ది శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసిలు తిరుపతి, కవిత, లక్ష్మి, సర్పంచులు మల్లయ్య, వెంకట రమణా రెడ్డి, సంపత్, రజిత, భద్రయ్య, మానస, అనూష, కిషన్ రావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలు పక్కగా అమలు చేస్తాం

రాయికల్, ప్రభాతవార్త



జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ చింతించకండి.. రంది పడకండి... కాంగ్రెస్ పార్టీ అధికారం స్వీకరించే సమయంలోనే కంగారుపి ప్రెస్‌మీట్ పెట్టడం మీ విజ్ఞతకే వదిలేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ పట్టణా ధ్యక్షుడు మ్యాకల రమేష్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరు గ్యారెంటీల అమలు ఫైల్‌పై సంతకం చేశారని, త్వరలోనే పథకాలు అమలు అవుతాయన్నారు. రాయికల్ చరిత్రలో అనే దశాలుగా గ్రామ గ్రామాన ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ కాలంలో అత్యధిక ఇండ్లు కట్టించామని, గతంలోమాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు హయంలో కూడా బీసీ కాలనీ ఇందిరమ్మ ఇండ్ల కట్టించి ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దళితబంధు, గృహలక్ష్మీ, ఉద్యోగాలు ఇవ్వకుండా ప్రజలను మోసం చేశారని గుర్తుంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ ఎద్దండి భూమారెడ్డి, నాయకులు ఎద్దంటి దివాకర్, కొయ్యాడి మహిపాల్, గుర్రం మహేందర్, రవీందర్‌రెడ్డి, బాపురపునర్సయ్య, మామిడిపల్లి రమేష్, ఆంజనేయులు, నర్సయ్య, సతీష్, సాగర్, ఖలీల్, లక్ష్మీనారాయణ, అశోక్, కిరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## ఆధార్ చూపించి బస్సు సర్వీస్‌లు ఉపయోగించుకోవాలి

కోరుట్ల, ప్రభాతవార్త



నేటి మధ్యాహ్నం 2గంటల నుండి తెలంగాణ రాష్ట్రం మొత్తంలో మహిళలకు ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు బస్సులో ఆధార్, ఓటర్ కార్డులు చూపించి ఉచితంగా ప్రయాణించవచ్చని డిపో మేనేజర్ విజయ మాధురి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలలో భాగంగా నేడు మహాలక్ష్మీ పథకం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మధ్యాహ్నం 1.30లకు ప్రారంభిస్తారన్నారు. ఇట్టి అవకాశాన్ని కోరుట్ల, పరిసర ప్రాంత మహిళలు సది ్వనియోగం చేసుకోవాలని సూచించారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన జువ్వాడి

కోరుట్ల, ప్రభాతవార్త



బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా నియమితులైన పొన్నం ప్రభాకర్‌ను కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న ఉచిత బస్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలన్నారు. తెలంగాణ తల్లి సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలు మీద సీయం రేవంత్‌రెడ్డి మొదటి సంతకం చేయడం చారిత్రక ఘట్టమన్నారు. డిసెంబర్ 9సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పథకం అట్టహాసంగా ప్రారంభిస్తుందని, 10లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద మెరుగైన ఆరోగ్య సేవలను ప్రభుత్వం ప్రారంభం చేస్తుందని, ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలో రెండవ శనివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు కల్లూర్‌రోడ్‌లోని మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు. మండలంలోని పైడిమడుగు సబ్ స్టేషన్ పరిధిలో గల పైడిమడుగు, జోగిన్‌పల్లి, సర్పరాజ్‌పూర్ గ్రామాలకు మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు సరఫరా నిలిపివేయబడుతుందన్నారు.

## శ్రీధర్‌బాబు కు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ మోయిన్ పాషా

రామగిరి–ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన దుద్దిళ్ళ శ్రీధర్ బాబును హైదరాబాద్‌లోని టూరిజం హోటల్ ది ప్లాజాలో కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభా కాంక్షలు తెలిపిన లొంక కేసారం సర్పంచ్ ఎండి. మంజూర్ తనయుడు డాక్టర్ ఎండి. మోయిన్ పాషా.వారి వెంట డాక్టర్ ఇద్రిస్ ఆర్థోపెడిక్ సర్జన్,బోయిని వంశి,నాగు తదితరులు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్,అనుచరులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్‌డిమాండ్

తిమ్మాపూర్ ,ప్రభాత వార్త:



మండలంలోని ఎల్‌యండి కాలనీలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎలక్ట్రానిక్ వస్తువులను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అనుచరులు దొంగతనానికి పాల్పడి 16 గాలి పంకలను,మూడు గీజర్లను,ఏసీలను,మిగతా ఫర్నీచర్‌ను దొంగతనం చేయడం జరిగిందని,ఈ విషయం స్థానికుల ద్వారా తెలుసుకొని ప్రభుత్వ అధికారులకు తెలియజేయడం జరిగిందని వెంటనే స్పందించిన అధికారులు జరిగిన దొంగతనంపై విచారణ చేసి గాలిపంకలను,ఏసీలను,గీజర్లను స్వాధీనం చేసుకున్నారని,మిగతా ఫర్నీచర్ కు సంబందించి ఎలాంటి ఆధారాలు చూపించడం లేదని ప్రభుత్వ ఆస్తులను దొంగతనం చేసిన మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పై చట్టరిత్యాచర్యలు తీసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు మోరపల్లి రమణారెడ్డి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోలు రమేష్,పోలు రాము,మామిడి అనిల్ కుమార్, గూడ కమలాకర్ తదితరులుపాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన రుద్రంగి రైతులు

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని కాంగ్రెస్ నాయకులు, రైతులు పెద్ద ఎత్తున శుక్రవారం వేములవాడ నియోజకవర్గ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను వేములవాడలోని తన నివాసంలో కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీసీసీ కార్యదర్శి చెలుకల తిరుపతి మాట్లాడుతూ నూతన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను కలిసి మండలంలోని రైతుల సమస్యల గురించి చర్చించడం జరిగిందన్నారు. మండలంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా సునీల్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 69వ జాతీయ మహసభలు ఢిల్లీలో నిర్వహించి, తెలంగాణ రాష్ట్ర కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ మేరకు కోరుట్ల పట్టణానికి చెందిన మాడవేణి సునీల్‌ను తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియామకం చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు జానారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ దేశభక్తి వైపు జాతీయత భావం వైపు నడిపిస్తానని, విద్యారంగ సమస్యలపై పరిష్కారం దిశగా ఉద్యమిస్తానన్నారు.

## ఎమ్మెల్యేను కలిసి యూత్ నాయకులు

కథలాపూర్, ప్రభాతవార్త



వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను మండల కేంద్రానికి చెందిన పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు కలిసి సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా గెలువాలని విస్తృతంగా ప్రచారాలు నిర్వహించామని, ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా గెలువడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కాశపత్రి వంశీ, కార్యదర్శి రాధారపు తేజ, కాశవాత్రి శశి, నల్లూరి నితీష్, హయతి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో మహిళలు ఎక్కడి నుండి ఎక్కడికైనా ప్రయాణించవచ్చు

**-నేటి నుండే ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం**

**-మహబూబాబాద్ డిపో మేనేజర్ ఎం.శివప్రసాద్**

మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,డిసెంబర్8,ప్రభాతవార్త



నూతన రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు, ట్రాన్స్ జెండర్‌లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు మహబూ బాబాద్ డిపో మేనేజర్ ఎం.శివప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ నేడు మధ్యాహ్నం 2గంటలకు ఈ కార్యక్రమాన్ని ప్రారం భిస్తున్నామని దీనికి జిల్లా కలెక్టర్ శశాంక, ఆర్డీవో అలివేలు ముఖ్య అతిధిలుగా హాజరవుతారని తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో ఉన్న మహిళలు వయస్సుతో సంబందం లేకుండా టిఎస్ఆర్టీసీ పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటి బస్సులలో కిలోమీటర్లతో సంబందం లేకుండా ఉచితంగా ప్రయాణించ వచ్చాన్నారు. వారి గుర్తింపు కొరకు ఆధార్‌కార్డు వెంట తెచ్చుకోవాల న్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## కేయూ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 8 ప్రభాతవార్త :



కేయూలో చాలాకాంటా పనిచేస్తున్న ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సమస్యలను వెంటనేప రిష్కరించాలని కేయూ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ప్రొ.ఈసం నారాయణ, డాక్టర్ పుల్లా శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం కేయూ రిజిస్ట్రార్ ప్రొ.టి.శ్రీనివాసరావును కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందచేశారు. ఈసంద ర్భంగా ప్రొఫెసర్ ఈసం నారాయణ, డాక్టర్ పుల్లా శ్రీనివాస్‌లు మాట్లాడుతూ 86మంది ఉద్యోగుల ఆర్‌పీఎస్‌లు అమలు చేయాలని, డిప్యూటీ రిజిస్ట్రార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, సూపరింటెండెంట్, జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు ప్రమోషన్లు కల్పించాల న్నారు. మరణించిన రెగ్యులర్, దినసరి వేతన, లంసం ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాలను చేపట్టాలని డిమాండ్‌చేశారు. గత ఆరేళ్లనుంచి తాత్కాలిక ఉద్యోగుల జీతాలను పెంచలేదని, ఇప్పటికైనా జీతాలు పెంచాలని కోరారు. ఉద్యోగుల కోరిక మేరకు బదిలీలు చేప ట్టాలని అన్నారు. పరీక్షల విభాగం, అడ్మినిస్ట్రేషన్ విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగులకు అదనపు జీతం చెల్లించాలని అన్నారు. వర్శిటీ ఉద్యోగి కుమారస్వామిని తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవా లని కోరారు. దూరవిద్య కేంద్ర ఉద్యోగి డాక్టర్ సంగాల ఎఫ్రామ్‌రాజ్‌ను అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి కల్పించాలన్నారు. అర్హులైన నాల్గవ తరగతి ఉద్యోగులు బొక్క మొగిలి, భరత్, సుమన్, రవి, మహేందర్, రాజన్న, నాగరాజు, ప్రవీణ్‌లకు టేబుల్‌వర్క్ విధులు కేటాయించాలని అన్నారు. రిజిస్ట్రార్‌ను కలిసిన వారిలో ప్రొఫెసర్ ఈసం నారాయణ, డాక్టర్ పుల్లా శ్రీనివాస్‌తోపాటు ఉద్యోగుల సంఘం నేతలు దామెర ప్రకాష్, నమిండ్ల కిరణ్‌కుమార్, బొక్క మొగిలి, వై.రవికుమార్, గాదె సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## 12న దివ్యాంగులకు క్రీడాపోటీలు

**మహబూబాబాద్,డిసెంబర్8,ప్రభాతవార్త**

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 12న స్థానిక ఎన్.టి.ఆర్ స్టేడియంలో దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి ఆర్.వరలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. 10-16సంవత్సరాల వయస్సు గలవారికి, సీనియర్ విభాగంలో 17-35సంవత్సరాల వారికి రన్నింగ్, షాట్‌పుట్, చెస్, జావిలింగ్ పోటీలు బాలబాలికలకు విడివిడిగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు 9642174243 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## ప్రమాదంలో రెండు కాళ్లు పోగొట్టుకున్న పేద రైతుకు వీల్ చైర్ అందించిన ఫౌండేషన్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం ఏరుకల గూడెం గ్రామానికి చెందిన నిరుపేద రైతు నల్ల మల్లారెడ్డి కొద్ది నెలల క్రితం ప్రమాదవశాత్తు తన రెండు కాళ్లు పోగొట్టుకున్నాడు. నడవలేని నిస్సాహస్థితిలో ఉన్న పేద రైతును గుర్తించిన ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్‌ను రైతు కుటుంబం ఆశ్రయించగా, ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపల్ల నరహరి ఐఏఎస్ చొరవతో శుక్రవారం బాధ్యుడు మల్లారెడ్డికి వీల్‌చైర్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో జీడి రాజుతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. ఫౌండేషన్‌కు ఏరుకల గూడెం గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## అంబాలలో వైన్ షాప్ ఎదుట గ్రామస్థులు ఆందోళన

కమలాపూర్, ప్రభాత వార్త:



హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని అంబాల గ్రామ ప్రధాన రహదారిపై ఉన్న వైన్ షాప్ ను ఇక్కడి నుండి వెంటనే తరలించాలంటూ గ్రామస్థులు ఆందోళనకు దిగారు. కాలనీలోని మహిళలు, పెద్దలు వైన్ షాప్ ఎదుట బైఠాయించి వైన్ షాప్ ను ఇక్కడి నుండి తరలించే వరకు షాపును ఓపెన్ చేయవద్దని, ఆఫీసర్ ల నిర్లక్ష్యం విడాలని నినాదించారు. ఇప్పటికే పరుమార్లు ఆఫీసర్లకు చెప్పిన పట్టించుకోవడం లేదని, వైన్ షాప్ కు వచ్చిపోయే మద్యం ప్రియులతో మహిళలకు ఇబ్బంది కలుగుతుందని, షాప్ పరిసర ప్రాంతాల్లో మూత్ర విసర్జన చేయడంతో దుర్వాసన వస్తుందని, భరించలేకపోతున్నామని వాపోయారు. గత వారం రోజుల క్రితం ధర్నా చేసినప్పటికి, సంబంధిత శాఖ ఆఫీసర్లు పట్టించుకోవడం లేదని, సమస్య పరిష్కారం అయ్యే వరకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కాలనీ వాసులతో మాట్లాడి సమస్య పరిష్కారం కు చొరవ చూపుతామని చెప్పారు. దానితో ప్రజలు ఆందోళన చేపట్టిన సమస్య సద్దుమణిగింది.

## కోదండరాంను కలిసిన ప్రజా సంఘాలు

ప్రభాతవార్త-బాలసముద్రం:



బిఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ని గద్ద దింపిన సందర్భంగా టీజెఎస్ అధినేత ప్రొఫెషర్ కోదండరాంకొ ప్రజా సంఘాల ఆధ్వ ర్యంలో పుష్ప గుచ్చాలతో ఉద్యమం అభినందనలు తెలియ జేశారు. ఈ కార్య క్రమంలో టీఎస్‌ఆర్‌టీసీ కార్మిక బహుజన ఫ్రంట్ రాష్ట్ర చైర్మన్ గోధుమల కుమారస్వామి, ఆర్ఆర్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే, టీజెఎస్ ప్రధాన కార్యదర్శి ధర్మ అర్జున్, తెలంగాణ రాష్ట్ర ఫారెస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మొజాల్ అలీ ఖాన్, ప్రధాన కార్యదర్శి బేతి శ్రీనివాస్ రెడ్డి, సికింద్రాబాద్ బార్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి ఐల కొమురయ్య, సయ్యద్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## ఆర్డీవోకు సీనియర్ సిటిజెన్స్ అభినందనలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష ఆధ్వర్యంలో సీనియర్ సిటిజెన్లకు ఓటేసేందుకు పకడ్బంధీగా ఏర్పాట్లు చేసిన రిటర్నింగ్ అధికారి ఆర్డీవో కె.నర్సింహమూర్తిని ఆర్డీవో ఛాంబర్లో కలిసి తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందించి సీనియర్ సిటిజెన్స్ అభినందించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ నడవలేని,అనారోగ్యంతో బాధపడుతున్న 80 ఏళ్ల వయోవృద్దులకు ఇంటి నుంచే ఓటు హక్కు 100 శాతం కల్పించిన,పోలింగ్ రోజు వృద్దులకు వీల్‌చైర్‌తో పాటు ప్రత్యేక క్యూ సౌకర్యం కల్పించడం పట్ల తమ అసోసియేషన్ తరపున ఆర్డీవోకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల అశోక్‌రావు,ఉపాధ్యాక్షులు బొల్లం విజయ్,పి.హన్మంత్‌రెడ్డి,ఎండి యాకూబ్,జగిత్యాల పట్టణ అధ్యక్షులు పి.సతీష్‌రాజ్,కోశాధికారి సింగం గంగాధర్,సంయుక్త కార్యదర్శి ఎండి ఎక్బాల్‌హుస్సేన్,జిల్లా,డివిజన్,పట్టణ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి అభినందనలు

**తెలిపిన జగిత్యాల టిఎన్జీవోలు**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :




తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఆవరణలో టిఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్,జిల్లా కార్యదర్శి నాగేంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు నూతన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వానికి పూర్తిగా సహకరిస్తామని అలాగే ఉద్యోగులకు రావాల్సిన ప్రయోజనాలను ప్రభుత్వం సకాలంలో అందించాలని ఆకాంక్షించారు. ఉద్యోగుల ప్రధాన సమస్యైన సిపిఎస్ రద్దు,పాత పెన్షన్ విధానం అమలు,పిఆర్సీని వెంటనే అమలు చేయడం,పెండింగ్ డిఎలు మంజూరు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో నాయకులు షాహిద్ బాబా,రాజేంధర్,రవికుమార్,హకీం,మధుకర్,సుగుణాకర్,నగేష్,ప్రమోద్,భాస్కర్,నాలుగవ తరగతి ఉద్యోగుల అధ్యక్షుడు చంద్రయ్య,మహిళా ఉద్యోగులు మమత,శ్రావణి,ఇంద్రజ,శివాని,రేఖ,ఉద్యోగులు పాల్గొన్నారు.

# రూ.52 కోట్ల నిధులకు మోక్షమెప్పుడో..!





### - మూలవాగు పై వంతెనల నిర్మాణమయ్యేనా
### - కాంగ్రెస్ సర్కారు పై మండలవాసుల ఆశలు
### - తాత్కాలిక రహదారుల పై వాహనాల రాకపోకలు
### - వానలోస్తే చాలు కొట్టుకపోతున్న కాజ్‌వేలు
### - ప్రతి యేటా ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**కోనరావుపేట,ప్రభాతవార్త:** గతంలో కాంగ్రెస్ పరిపాలన కాలంలోనే మూలవాగు పై కట్టిన కాజ్‌వేల పైనా మండల వాసుల రాకపోకలు సాగేవి. కలక్రమేనా ఆవికాస్త మూలవాగు వరద ఉధృతికి కొట్టుకుపోయాయి. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికి, తాత్కాలికంగా రోడ్లు వేసి, మూలవాగు పై వాహనాల రాకపోకలు సాగేలా చర్యలు తీసుకున్నది. ప్రతి వానకాలం కాజ్‌వేలు కొట్టుకుపోవడం, వాటికి తాత్కాలిక మరమ్మతులు చెపట్టడం జరిగింది. ఏకంగా రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి నిజామాబాద్ జిల్లాకు వెళ్లె ప్రధాన రహదారి పై ఉన్న కాజ్‌వే సైతం వానకాలంలో కొట్టుకుపోవడంతో పూర్తిగా వాహనాల రాకపోకల నిలిచిపోయి, జిల్లాల మధ్య సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి.అయితే ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మూలవాగు పై నాలుగు వంతెనల నిర్మాణానికి రూ.52 కోట్లు నిధులు మంజూరు చేసింది. టెండర్లు పిలిచే సమయానికి ప్రభుత్వం గద్దెదిగింది. దీంతో మంజూరైనా నిధులతో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వంతెనల నిర్మాణం చేపట్టేందుకు టెండర్లు పిలిచి, పనులు చేయాలనే గంపెడు ఆశతో మండల ప్రజలు ఉన్నారు.కోనరావుపేట మండలం నిజామాబాద్-మామిడిపల్లి గ్రామాల మధ్య ఉన్న హైలేవల్ వంతెన నిర్మాణం, బావుసాయిపేట-వెంకట్రావుపేట, వట్టిమల్ల-నిమ్మలిపల్లి, కొండాపూర్ వద్ద పెంటి వాగు పై హైలెవల్ వంతెన నిర్మాణం కోసం రూ.52 కోట్లు నిధులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసింది. కాగా కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ సర్కార్ ఆ నిధులతో పూర్తి స్థాయిలో వంతెనల చేపడుతుందా.. లేక కొత్తగా నిధులు మంజూరు చేసి వంతెన నిర్మాణం చేస్తుందా అనే సందేహాలు ఉన్నాయి. ఏది ఏమైనా వచ్చే వాన కాలంలోపు వంతెన నిర్మాణం పనులు చేపట్టి, పూర్తి చేస్తేనే మూలవాగు పై రాకపోకలు సజావుగా సాగుతాయి. లేకుంటే ప్రతి యేటా వంతెనలు కొట్టుకుపోయి, ఇబ్బందులు పడ్డా సంఘటనలే పునరావృతం అవుతాయి. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సమయంలో జగిత్యాలకు చెందిన జీవన్‌రెడ్డి రోడ్లు భవనాల శాఖ మంత్రి ఉన్న సమయంలోనే ఐదు కాజ్‌వేల నిర్మాణం చేపట్టారు. ఇప్పటి వరకు వాటిపైనే రాకపోకలు కొనసాగుతున్నాయి. ఆవికాస్త వరద ఉధృతికి కొట్టుకపోవడంతో, తిరిగి అదే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ప్రజలు మరింతా ఆశలు పెట్టుకున్నారు. ఎందుకంటే ఈ మూలవాగు పై హైలేవల్ వంతెనలు నిర్మాణం చేపడుతుందనే ఆశతో మండల వాసులతో పాటు మూలవాగు పరివాహక ప్రాంత గ్రామ ప్రజలు ఉన్నారు.ప్రస్తుత రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మండలంలోని మూలవాగు పై వంతెనల నిర్మాణం చేసి,మండల ప్రజల రాకపోకల కష్టాల సమస్యను పరిష్కారించాలని కోరుతున్నారు.

# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న రాజేశం గౌడ్



**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని శుక్రవారం రాత్రి రాష్ట్ర ఆర్థిక సంఘం ఛైర్మన్, మాజీ మంత్రి రాజేశం గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సాంప్రదాయ పరిధీలో స్వాగతించి ఆలయంలో శ్రీ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదం అందించి ఆశీర్వదించారు.

# కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన పంచాయతీ రాజ్ ఉద్యోగులు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** టిఎస్ఎల్ఎ-2023ను కలెక్టర్ మేడం ఆధ్వర్యంలో విజయవంతంగా పూర్తి చేసినందుకు కలెక్టర్ మేడంకు ఎసిఎల్బీ సార్‌కు,రెవెన్యూ ఎసి మేడంకు తెలంగాణ పంచాయతీ సెక్రటరీ ఫెడరేషన్ తరపున డిపివో ఆధ్వర్యంలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చూసి నన్ను గెలిపించారు

### - ప్రజలకు ధన్యవాదాలు
### - జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** నియోజకవర్గంలో అభివృద్ధిని చూసి నన్ను గెలిపించారని ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల నియోజకవర్గం నుండి జగిత్యాల ఎమ్మెల్యేగా రెండవసారి గెలిచిన సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను ఎమ్మెల్యే క్వార్టర్లో కలిసి పుష్పగుఛ్చాలు అందజేసి,సత్కరించి అభినందనలు తెలిపిన పట్టణ,మండలాల,గ్రామాల ప్రజాప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు,అధికారులు.ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గంలో అభివృద్ధి పనులను చూసి బిఆర్ఎస్‌ను జగిత్యాలలో గెలిపించిన ప్రజలు.ప్రజలకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో 6 గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.నేడు రాష్ట్రంలో వరిధాన్యం కొనుగోలు జరుగుతున్నాయని వెంటనే అన్ని పంటలకు ప్రతి క్వింటాళ్లుకు 500 రూపాయలు మద్దతు ధర ప్రకటించాలని అన్నారు.మహిళలకు కళ్యాణలక్ష్మి 1 లక్ష రూపాయలతో పాటుగా ఒక తులం బంగారం ఇస్తామని ప్రజలను మభ్యపెట్టారని వాటిని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.18 కోట్లతో మంచినీళ్ల బావి నుండి చల్‌గల్ వరకు బ్లాక్ స్పాట్ రోడ్డు పనులు జరుగుతున్నాయి.జగిత్యాల పట్టణంలో పార్కులు, వైకుంఠధామాలు, మార్కెట్లు, బతుకమ్మ ఘాట్లు,ఓపెన్ జిమ్, మైదానంలు,ఇలా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు 1000 కోట్లతో చేపట్టడం జరిగింది. విద్య, వైద్యం, వ్యవసాయం అన్ని రంగాల్లో జగిత్యాల అభివృద్ధి చెందింది. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాకపోయినా ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.కాంగ్రెస్‌పార్టీ అమలు చేస్తానని చెప్పిన ప్రతి హామిని ప్రజలకు చేరే విధంగా ప్రశ్నిస్తానని వాటి సాధనకు కృషి చేస్తానని అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ఫ్యూరీ ఫైర్, కూల్ ఫ్రిజ్ వితరణ

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా పరిశుభ్రమైన త్రాగునీటిని అందించాలనే ఉద్దేశ్యంతో వాషింగ్టన్ తెలంగాణ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో లక్ష రూపాయల విలువ గల వాటర్ ప్యూరీ ఫైర్, కూల్ ఫ్రిజ్ (ఆర్ఓ విత్ వాటర్ డిస్పెన్స్)ను ఉచితంగా అందజేశారు. ఇట్టి వాటర్ ప్యూరీ ఫైర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆరోగ్యవంతమైన త్రాగునీటి కోసం వాటర్ ఫ్యూరీ ఫైర్ ఉచితంగా అందజేసిన వాషింగ్టన్ తెలంగాణ అసోసియేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంస్థ ద్వారా 2022 సంవత్సరంలో వివిధ పాఠశాలలకు బేంచీలు, 2023 సంవత్సరంలో అయిదు ప్రభుత్వ పాఠశాలలకు వాటర్ ఫ్యూరీ ఫైర్, కూల్ ఫ్రిజ్‌లను అందజేసినట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు. వాషింగ్టన్ తెలంగాణ అసోసియేషన్ తెలంగాణ సంస్కృతిని, సాంప్రదాయాలను అమెరికా దేశంలో వాషింగ్టన్ రాష్ట్రంలోని తెలంగాణ ప్రజలకు, వారి పిల్లలకు ఒక వేధిక కోసం తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత రాజ్ మందాడి, డి మహేష్ మొదలగు తెలంగాణ వాదులతో ఈ సంస్థను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెజ్జంకి లక్ష్మన్, ప్రధానోపాధ్యాయులు దోమ లింగారెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు పన్యాల భూపతిరెడ్డి, పన్యాల మహేందర్ రెడ్డి, సంస్థ ప్రెసిడెంట్ కుంబం శ్రావణి, వైస్ ప్రెసిడెంట్ పన్యాల నాగార్జున్‌రెడ్డి, సంస్థ బోర్డు మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల వరాండాలో యథేచ్చగా ఉపాధ్యాయుల ద్విచక్ర వాహనాలు

**చిగురుమామిడి, ప్రభాతవార్త**

చిగురుమామిడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల తరగతులకు ఎదురుగా ఉన్న వరాండాలో ఉపాధ్యాయుల ద్విచక్ర వాహనాలు రక్షణ నిమిత్తం పార్క్ చేసి ఉంచిన దృశ్యాలు శుక్రవారం రోజున ప్రభాతవార్త కెమెరాకు చిక్కాయి. వర్షాలకు తడిసి తమ వాహనాలు ఎక్కడ పాడై పోతాయో అనే ఉద్దేశ్యంతో వరాండాపై యథేచ్చగా ఉంచారు. వరాండాలో వాహనాలను ఉంచడం వలన విద్యార్థులకు నడవటానికి కాస్త ఇబ్బందిగానే ఉన్నట్లు తెలిసింది. తమ వాహనాలను కాపాడుకోవాలని వరాండాలో నిర్లక్ష్యంగా ద్విచక్రవాహనాలను ఉంచడంపై పలువురు ప్రశ్నిస్తున్నారు.

